నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES




కరీంనగర్ రూరల్: ఫకీర్‌పేట ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

.. 16లో

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

• కాంగ్రెస్, బీజేపీ నాయకులు మోసగాళ్లు • 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చీకటిమయం • కేసీఆర్ లేని తెలంగాణను ఆగం చేస్తరు • రాష్ర్టాన్ని దొంగల చేతుల్లో పెట్టొద్దు • నేను అభివృద్ధి చేస్తుంటే.. బండి సంజయ్ విధ్వంసం కోరుకుంటున్నడు • ఎంపీగా గెలిచినంక అందరినీ దోచుకున్నడు • ఓటుకు రూ.20 వేలు పంచేందుకు సిద్ధమైండు • కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ • దుబ్బ పల్లి, ఫకీర్‌పేట, జూబ్లీనగర్, నగరంలోని 44, 45, 26 డివిజన్లలో విస్తృత ప్రచారం • దుబ్బపల్లిని దత్తత తీసుకుంటానని హామీ

''కాంగ్రెస్, బీజేపీ నాయకులు మోసగాళ్లు.. 50 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్ తెలంగాణను చీకటిమయం చేసింది. పోరాడి సాధించుకుని అభివృద్ధి చేసిన రాష్ర్టాన్ని దొంగల చేతిలో పెట్టొద్దు. కేసీఆర్ లేని తెలంగాణను ఆగం చేస్తరు. నేను అభివృద్ధి చేస్తుంటే.. ఎంపీ బండి సంజయ్ విధ్వంసం కోరుకుంటున్నడు. ఆయన ఎంపీగా గెలిచినంక అందరినీ దోచుకున్నడు. ఇప్పుడు ఓటుకు రూ.20 వేలు పంచేందుకు సిద్ధమైండు. మేం చేసిన అభివృద్ధిని చూడండి. బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి'' అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ కోరారు. శనివారం ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని దుబ్బపల్లి, ఫకీర్‌పేట్, జూబ్లీనగర్ గ్రామాలు, సాయంత్రం కరీంనగర్‌లోని 44, 45, 26 డివిజన్లలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మంత్రి ప్రసంగించారు. **- కార్పొరేషన్/ కరీంనగర్ రూరల్, నవంబర్ 18**

# 10 హెచ్‌పీ మోటర్లపై రచ్చ

.. 8లో

## కాంగ్రెస్ పూటకోమాట.. రైతులను ఆగం చేసే కుట్ర

- పెద్ద మోటర్లకు మారితే ఒక్కో రైతుపై లక్ష దాకా ఆర్థిక భారం
- భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతులోకం
- ఎవుసానికి 10 హెచ్‌పీ వాడుతరా..? అంటూ సూటి ప్రశ్న
- కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం
- మళ్లీ మాటమార్చి 24గంటలు అనడంపై విమర్శలు
- ఆ పార్టీ నాయకులను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిక
- ప్రస్తుతమున్న విద్యుత్ సామర్థ్యం సరిపోదంటున్న అధికారులు



అన్నదాతలను ఆగం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతున్నదా? 24 గంటల కరెంట్‌పై మాయమాటలు చెబుతున్నదా..? పూటకోమాటతో పుట్టిముంచే కుట్రలు చేస్తున్నదా..? అంటే రైతులోకం అవుననే తేల్చి చెబుతున్నది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరే అందుకు నిదర్శనమని ఆగ్రహిస్తున్నది. ఓసారి రైతులకు మూడు గంటల కరంటే చాలని, మరోసారి 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకుంటే సరిపోతుందని, ఇప్పుడు మ్యానిఫెస్టోలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామంటూ డ్రామాలు ఆడుతున్నదని మండిపడుతున్నది. వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, అన్నదాతలను అప్పులపాల్జేసేలా వ్యవహరిస్తున్నారంటూ భగ్గుమంటున్నది. అసలు రేవంత్ చెప్పినట్టు.. ఎవుసానికి ఎవరైనా పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే బోర్లుంటయా..? భూమిలో నీళ్లుంటయా..? ఊటలొస్తయా..? అని ప్రశ్నిస్తున్నది. 10 హెచ్‌పీ పెట్టాల్సి వస్తే ప్రతి రైతుపైనా లక్ష రూపాయల వరకు భారం పడుతుందని, ఉమ్మడి జిల్లాలో 4.18 లక్షల మంది కర్శకుల బతుకులు ఆగమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఆ పార్టీ నేతలు అజ్ఞానంలో ఉన్నారని, తాము చేసిన తప్పులను సరిదిద్దుకొనేందుకు అడ్డదిడ్డమైన సలహాలు ఇస్తున్నారని ఎద్దేవా చేస్తున్నది. వాళ్లను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిస్తున్నది.

**- కరీంనగర్, నవంబర్ 18**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

### మళ్లా రాత్రి బావులకాడ పండుమంటరా..?



కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రేవంత్‌రెడ్డి ఎవుసం గురించి ఏదేదో మాట్లాడుతున్నరు. వాళ్లకు ఏం తెలువది. వారెన్నడన్న ఎవుసం కాడికి పోయిన ముఖాలేనా. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మూడు గంటల కరెంటు సాల్తదని వంకరగా మాట్లాడుతున్నరు. మమ్ముల మంచిగ బతుకనియ్యరా..? మల్ల కరెంటు తిప్పలు పెట్టి బాయిల కాడ పండుమం టరా..? వారు పాలనలో మేం ఏం సుఖపడలే. కానీ ఈ తొమ్మిదేండ్ల సంది ఏ రంది లేకుంట ఎవుసం చేసుకుంటున్నం. రేవంత్ రెడ్డికి ఎద్దు ఎరుకలేదు. ఎవుసం ఎరుకలేదు. కేసీఆర్ సారు రైతుల మనసు ఎట్ల గెలిచిండో ఆయనకు తెలుసా? సారు ఎవుసం చేస్తడు కావట్టి విత్తనాల కాడికెళ్లి, కరెంటు మోటరు దాక అన్నింటిపై అవగాహన ఉంటది. ఆయన అసొంటోడు గతంల లేకనే మేం చాలా ఇబ్బందులు పడ్డం. కేసీఆర్ సార్ అసొంటోల్లు ఓ ఇరవై, ముప్పై ఏండ్ల కింద ఉంటే మా పరిస్థితి ఎంతనో మారిపోవు. ఇప్పుడున్న పరిస్థితిల మూడు గంటల కరెంటు ఎట్ల సరిపోతది. ఆయనన్నట్టు 10 హెచ్‌పీ మోటరు పెట్టుకున్నా ఒక పొలానికి సెట్ అయితది. వేరే పంటలెట్ల. పునాసకు అంత పెద్ద మోటర్‌తో నీళ్లు కట్టుకునేటట్టు ఉంటదా. మా రైతులకు కేసీఆర్ సార్ సీఎం అయితేనే మాకు కష్టాలు ఉండయి.

**- వంగాల శ్రీనివాస్‌రెడ్డి, రైతు, నుస్తులాపూర్(తిమ్మాపూర్)**

# సీఎం సభను విజయవంతం చేయాలి



- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్
- ఏర్పాట్లపై పార్టీ నాయకులతో సమీక్ష .. 16లో

# కాంగ్రెసోళ్లు ఇక చేసేదేమీ లేదు

• బీఆర్ఎస్ హయాంలోనే సమగ్రఅభివృద్ధి
• కేసీఆర్ వస్తేనే పేదలకు మరిన్ని పథకాలు
• అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటేయాలి
• హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

.. 14లో



చిగురుమామిడి: రామంచలో నెత్తిన బతుకమ్మతో వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్



# అవినీతిని నిరూపించాలె

• లేకుంటే ఎన్నికల నుంచి తప్పకుంటవా?
• మధురానగర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా?
• మేడిపల్లి సత్యానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సవాల్

.. 3లో



# ఆపద వస్తే అండగా ఉంటా

హుజూరాబాద్ రూరల్: పెద్ద పాపయ్యపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ పాడి కౌశిక్‌రెడ్డి

.. 16లో

• అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా • బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి • హుజూరాబాద్ మండలంలో విస్తృత ప్రచారం